మనోహరమైన సువాసనలను కలిగిన
పర్ఫ్యూమరీ కాంపౌండ్స్
కాస్మెటిక్స్ అండ్ అగరబత్తులకు
బహుమేలైనవి
Mattupalli Sambamurthy
Arundelpet Guntur

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 240

S. వారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 10-12-1965 THE ANDHRA PATRIKA MORNING 4 పుటలు 8 పైసలు

దేశవ్యాప్తంగా ఒకేరకమైన యూనివర్శిటీ విద్యావిధానం ఉత్తమం

ముఖ్యమంత్రుల సభ ఏర్పాటు చేసి రూపొందించాలని బ్రహ్మానందరెడ్డి సూచన

యూనివర్శిటీల బిల్లుపై దుమారానికి విచారం: శ్రీ డి.ఎస్.రెడ్డి విమర్శలపై ముఖ్యమంత్రి ఖండన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 9:

విశ్వ విద్యాలయ విద్యా-విషయంలో ఒక విధానాన్ని నిర్ణయించేందుకు కేంద్ర విద్యామంత్రిని, విశ్వ విద్యాలయ విద్యామండలి, విశ్వ విద్యాలయాల విరాళాల సంఘం అధ్యక్షులను, ముఖ్య మంత్రులను సమావేశ పరచవలసిందిగా ప్రధాన మంత్రిని అర్థించటం సమంజసంగా ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు తమ వసతి భవనంలో ఏర్పాటైన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో సూచించారు.

అట్టి సమావేశం చేసిన నిర్ణయానికి ప్రతి రాష్ట్రం తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని కూడా అయన అన్నారు.

ఈ వ్యవహారంలో సంబంధంకల కొంత మంది ముఖ్యులు, ఈవాడు దేశంలో చెలరేగి ఉన్న పరిస్థితులను తగినంత శ్రద్ధతో పరిశీలించక మునుపే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయటం విచారకరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెల్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించి ముఖ్య మంత్రి ఇలా అన్నారు : శ్రీ డి.ఎస్. రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. వాటిని వక్రీంచుకోవలసిరాలేదని నాకు మొదట్లో అనిపించింది. అయితే దేశపాలకు కన్నాన్నిగూర్చి అయన చేసిన కొన్ని వ్యాఖ్యలు కష్టంచేదిగా ఉన్నాయి. విశ్వవిద్యాలయం అంటే ఏమిటో తెలిసినవారు పనిచాలయంలో లేరనికూడా అయన అన్నారు. ఆ మాటలు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అగడగిన మాటలు కావు. ఆ వాక్యాలను మరోకసారి చదువుకుని తగిన విధంగా క్షమాపణ చెప్పుకోవలసిందిగా ఆయనకు నేను సలహా ఇస్తున్నాను.

"భవన బిల్లులను అనుసరించి విశ్వవిద్యాలయాల ప్రస్తుత ఉపాధ్యక్షులు తమ పదవీకాలం మూడేళ్లు పూర్తి అయ్యాకనే, ఆ పదవులనుంచి తప్పుకోవలసి ఉంటుంది. వారి పదవీకాలం తగ్గించేందుకు ప్రభుత్వం తుశాసనం తీసుకురాలేదని దీనినిబట్టి విదితమవుతోంది. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు తాము మాజాతీతులమని ఎందుకు అనుకోవాలో నాకు అర్థంకావటంలేదు. దేశంలో అత్యున్నత అధికారి మొదలుకుని ఎన్నికైనవారు, నియుక్తులైనవారు అన్న విచక్షత లేకుండా అందరినీ, అధికార దుర్వినియోగం జరిగిన సందర్భాలలో తొలగించే వీలు ఉన్నప్పుడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను ఎందుకు తొలగించరాదు? అధికార దుర్వినియోగాన్ని నిరోధించేందుకు ప్రతి వారికి భయం కల్పించటం జరిగింది. ఏ పదవిలో ఉన్నప్పటికీ ప్రతివారు ఇందుకు తలవంచవలసిందే.

"నేను నిష్పాక్షికమైన దృష్టిలో ఆలోచించి చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభ చేసిన పని సంప్రదాయ సరుద్ధమైనది కాకపోయినా, ఈ విషయంలో అనవసరంగా దుమారం చెలరేగినందుకు నేను బాధపడుతున్నాను. అసక్తిగల కొంతమంది మిత్రులు ఆత్మనిష్ఠమైన దృక్పథంతో అనుసరిస్తూండటమే దీనికి కారణమన్న భావం నాకు కలుగుతోంది. ఒకరిని పదవినుంచి తొలగించి, మరొకరికి దానిని కట్టబెట్టాలన్న భావం కాదు సభకుగాని, ప్రభుత్వానికిగాని ఎన్నడూలేదు. కొన్ని అవాంతర పరిస్థితులను ఎదుర్కోగల నేర్పుకు ఒక కారణాన్ని అయారు చెయటమే ఈ ప్రయత్నం లక్ష్యం. ఈ సందర్భంలో దేశంలోని సెక్యూలర్ శక్తులు విశ్వవిద్యాలయాల చట్టాలు ఎలా ఉన్నాయో పరిశీలించటం అవసరమవుతోంది. ఉదాహరణకు విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు ఇవ్వటమన్న విషయం మీదనే ప్రధానంగా వివాదం వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రస్తుత చట్టంలో వున్న నిబంధన ఏమిటో చదివిస్తాను.

ఉస్మానియా విశ్వవిద్యాలయం 1959 చట్టంలోని 8 వ సెక్షన్‌లో "తరిగి, ఉద్యోగ్యత అన్న నిర్దిష్టకాలంలో ఒకటి, రెండు, మూడు, నవసెక్షన్లవారు, నాలుగవ నవ సెక్షన్‌లో ఇలా వుంది : అనుకు సంతృప్తికర మైన విధంగా విశ్వవిద్యాలయం నిర్మిత వ్యవధిలోగా బ్యుత్పత్తిగల వ్యక్తిని, అది ఇచ్చిన సంబంధిత లేదా నిండికోటే నేరుగ ఏర్పాటును పరిశీలించిన అనంతరం ప్రభుత్వం అనుకు ఉపదేశించి లోబడి ఆదేశాలను జారీచేయవచ్చు. విశ్వవిద్యాలయం ఆదేశాలకు లోబడి శ్రీ పరుచూరి సాంబశివరావు కార్యదర్శి శ్రీ పరుచూరి సాంబశివరావు చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుసరించిన విధానం

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర మాసము 1965 సం. డిశంబరు 10 శుక్రవారం శుక్లపక్షం విదియ : రా. 8—4 ; ఉద్రా : రా. 10—18 ; వర్జ్యం : ఉ. 7—29 మొదలు 9—0 వరకు.

1965 సం. డిశంబరు 11 శనివారం శుక్ల తదియ : రా. 8—54; పుష్యమి : రా. 8—47 ; వర్జ్యం : ఉ. 9—38 మొదలు 11—3 వరకు. తె. 4—11 మొదలు 5—40 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులెరుగువి యొనరించిన
వరవర యుపకృతియు తన మనంబునగు దా
వొరులకు నవి సేయుటకిని
వరయణము వరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర మా॥ విదియ శుక్రవారం

సవరణ బిల్లుల వ్యవహారం

దేశంలో అటు కేంద్ర ప్రభుత్వ వర్గాలలోనూ, ఇటు విద్యాసేత్తలలోనూ, ఉన్నత విద్యను పోషిస్తున్న సంస్థలలోనూ, తీవ్రమైన ఆందోళనకు, అలజడికి దారితీసిం ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుల వ్యవహారంపై ఇవ్వడు రాష్ట్రప్రభుత్వం పునరాలోచనచేసే ధోరణి ద్యోతకం అవుతున్నది.

కేంద్రంతో సంప్రదించకుండా ఈ బిల్లుల విషయమై ముందు ఏ ఏదీ జరగదని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి తమకు హామీయిచ్చినట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు లోక్‌సభలో ప్రకటించారు అయితే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఈ సవరణ బిల్లులు పూర్వపువిశ్వవిద్యాలయాల చట్టాలకన్నా ఎంతో మెరుగ్గా ఉన్నట్లుభావిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన ప్రధాన మంత్రికి కూడా తెలియచేసినట్లు తెలుస్తున్నది. అయితే ఆ మెరుగు లేఖిలోమాత్రం తెలియ రావడం లేదు అవి ప్రకాశం చెందలేదు.

ఆ మెరుగులు ఏమన్నా ఉంటే అవి ఈ బిల్లులను గురించి ఏర్పడిన వివాదానికి సంబంధించినవి కావు ఈ బిల్లులకు సంబంధించి సంతవరకు తెంచే చర్చనీయాంశములు ఉన్నాయి ఆ రెండు అంశాలే ఇటు రాష్ట్రంలోను, అటు దేశంలోను అంతటా ఈ బిల్లుల పట్ల వైముఖ్యాన్ని తెచ్చిపెట్టాయి. అవి (1) విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను, (వైస్ ఛాన్సలర్‌లను) ఛాన్సెలర్ అంటే గవర్నరు నియమించే పద్ధతి. ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టు విడుపు లేకుండా, సర్వ విద్యా వ్యవస్థ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించింది సిండికేట్లకు, సెనేట్లకు ఈ వైస్ ఛాన్సెలర్ నియామకం వ్యవహారంలో ఎటువంటి సంబంధం లేకుండా చేయ చూస్తున్నది.

(2) ఈ బిల్లుల ప్రకారం ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు విద్యా విభాన సంబంధమైన ఉత్తర్వులు జారీచేయవచ్చు అటువంటి అధికారాన్ని ఈ బిల్లులద్వారా ప్రభుత్వం పుచ్చుకొంటున్నది అంటే ఈ విశ్వవిద్యాలయాలను 'సిరు ఇట్లా చెయ్యాలి, 'అట్లా చెయ్యాలి అని ప్రభుత్వం శాసించవచ్చు ఈ రెండు అంశాల మూలంగాను ఈ బిల్లులలో ఆరవ ప్రాంతం నుంచి అంశాలున్నప్పటికీ, ప్రభుత్వం చేసినట్లుగా చదువు, తల పెట్టినసంస్కరణం సర్వప్రజాస్వామ్య ధర్మాలకు, విద్యా ధర్మాలకు విరుద్ధమైనవైన, విద్యమీద రాజకీయాల యాక్క నిరంకుశ ఆధిపత్యం స్థాపనకు దారితీసే పరిస్థితికి ప్రోదిచేస్తున్నట్లు అవుతుంది

ఇప్పుడు ఈ బిల్లులు ఉన్న పద్ధతిలో శాసనాలు అమలు జరిగితే, విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వం ప్రమేయం అధికం అవుతుంది. అందులో అనుమానానికి ఆస్కారం లేదు. కాని ముఖ్యమంత్రి ఉన్న తాశయాలు, ఉన్నత ఉద్దేశాలు కిలవాలైతే ఎటువంటి లోపమూ జరక్కపోవచ్చు. కాని ఎప్పుడూ ఇలాంటి ముఖ్యమంత్రులే ఉంటారని ఎట్లా? అందువల్ల ఇటువంటివ్యవహారాలను ప్రభుత్వాయత్తం చెయ్యడం ఎంత మాత్రమూ ఉచితం కాదు.

అందుచే విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం అంతర్విశ్వవిద్యాలయాల మండలి తాలూకు స్థాయీ సంఘం ఈ బిల్లులను విమర్శించాయి ఖండించాయి. తొండర పడవద్దని హెచ్చరించాయి కేంద్ర విద్యా మంత్రి ఆదినుంచీ ఈ హెచ్చరిక చేస్తూనే వున్నారు. ఈ హెచ్చరికలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపట్టించుకోలేదు. పట్టించుకొని ఉన్నట్లయితే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడ్డంగానీ, ప్రభుత్వం ఇరుకునపడటంగానీ జరిగి ఉండేది కాదు. ఇప్పుడు ఈ బిల్లుల వ్యవహారం రాష్ట్రానికి పెద్దమచ్చగా తయారయింది. ఇక ఇప్పుడుతగిలిగూర్గం నిర్ణయించు కొనడంలో వ్యవధి ప్రతిష్టలు మొదలైనవి అడ్డురాకూడదు. ఈ బిల్లులు చిక్కనివీటివలన రాష్ట్రంలో ఉన్నత విద్య అవ్యవస్థ పాలవుతున్నది. విద్యాభివృద్ధికి చురుకే కాని మేలు జరుగదు. ఈ బిల్లులవలన విద్యా రంగంలో మన రాష్ట్రం అనేక వివర్యయాలను ఎదుర్కొనవలసి వస్తుంది.

విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యాన్ని ఎట్లా కాపాడ్డమో ప్రభుత్వం ఆలోచించాలికాని ఆ స్వాతంత్ర్యాన్ని హరించకూడదు. ఇప్పుడు ఈ బిల్లులు ఆ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నాయి అందుకు తప్ప ఇవి మరే ఎందుకూ పనికిరావు.

అందుచే ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిగారు ఈ సర్వ వ్యవహారాల్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లాగారు కలసి మాట్లాడుకోవడం మంచిదన్నారు శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు నాతోను కేంద్రంతోను మాట్లాడిన తరువాతనే ముందు పని జరిపిస్తాము" అన్నారని శ్రీ శాస్త్రిగారు చెప్పారు. ఈ మంతనాలవలన పరిస్థితి చక్కబడవచ్చు. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు పట్టువిడుపుకల మనిషి. కేంద్రంతో మంతనాలకు అంగీకరించారు. ఈఅంగీకారం శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి ఉచితజ్ఞతకు నిదర్శనంగా ఉన్నది.

పి. టి. ఐ. సిబ్బంది సమ్మె

యాజమాన్యంవారు బోనసు తగ్గించినందుకు నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 : ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్‌ఇండియావార్తాసంస్థ సిబ్బందినేటిఉదయం 10 గంటలనుంచి సమ్మె చేస్తున్నారు. రేపు ఉదయం 10 గంటలవరకు ఈ సమ్మె సాగుతుంది. వార్తాసంస్థ యాజమాన్యంవారు 1న్నర మాసాలు యిచ్చే బోనసును 16 రోజులకు తగ్గించినందుకు నిరసనగా సిబ్బంది సమ్మె చేశారు.

రైల్వేల అవసరాలకు 6 కోట్ల డాలర్ల ఋణం

భారత్‌కు ప్రపంచ బ్యాంకు సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 : భారతదేశం రైల్వేల అవసరాలకుగాను ప్రపంచ బ్యాంక్ 6 కోట్ల డాలర్ల ఋణం ఇవ్వనున్నట్లు ఇప్పటి అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవస్తున్నది.

పాతకిటికీలుమరమ్మతులుతొలగించి వాటిస్థానే కొత్త సామగ్రులను ఏర్పాటు చేయడానికి రైల్వేలకు, ఆధునికమైన పద్ధతి పాటించేందుకు బేరంచెయ్యడానికి ఈ ఋణం ఉపయోగించబడుతుందని తెలుస్తున్నది.

భారతం ప్రపంచబ్యాంకు బృందం ఒకటి న్యూఢిల్లీకి వచ్చి భారతదేశం రైల్వేల అవసరాలనుగూర్చి పరిశీలన చేసింది. ఇప్పుడు భారతదేశం బృందం ఒకటి ఈ ఋణాన్ని గురించి మంతనాలు సాగించడానికి వాషింగ్టన్‌కు త్వరలో బయలుదేరుతుంది.

భారతదేశంలో రైల్వేల రవాణా సౌకర్యాల అవసరాలను ప్రపంచబ్యాంకు గుర్తించి ఉన్నదని, పూర్వం ఈ సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం మంజూరుచేసిన మొత్తాలను త్వరితగతిని భారతదేశం వినియోగించుకోవాలని కోరుతున్నదని తెలుస్తున్నది.

ఇచ్చిన అప్పులను భారతదేశం త్వరితగతిని వాయిదాపెట్టుకొనుచున్నదని, ఈ విషయం రేటు ఇప్పుడుకూడా మందంగానే ఉన్నదని, ఈ మొత్తాలను ఇప్పటికన్నా త్వరితగతిని వినియోగించుకొనడం మంచిదని బ్యాంకు అధికారులు భావిస్తున్నారనికూడా తెలియవస్తున్నది.

విద్యా విధానం: ముఖ్యమంత్రిసూచన

(1 వ పేజీ తరువాయి)

పంపబడుతుంది. ఈ సంఘం తనికీ చేయవచ్చు. ఆ సందర్భంలో బోధనను, విశ్వవిద్యాలయం నిర్వహించే ఇతర కార్యకలాపాలను తనిఖీ చేయుంచి, విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఏ విషయాన్నిగూర్చి అయినా దర్యాప్తు జరిపించవచ్చు.

జెనాలజీ హిందూవిశ్వవిద్యాలయ చట్టంలో దర్యాప్తుకు సంబంధించి దఫా సెక్షన్ రెండవ క్లాజులో ఇలా ఉంది : ఒక వ్యక్తిచేతగాని, వ్యక్తులచేతగాని, విశ్వవిద్యాలయాన్ని, దాని భవనాలను, పరీక్షలను, బోధన పనులపాయాలను తనిఖీ చేయుటకే అధికారం విజిటర్‌కు ఉంటుంది.

"అందువల్ల పరిణామ ఒత్తిళ్లలోని లదేశాలు సంబంధించిన సెక్షన్ ఎందుకు అర్థమవుతుంది. ఇప్పుడు ప్రధాన సమస్య, ప్రస్తుతం వున్న విశ్వవిద్యాలయాలన్నిటికీ ఒక్కటే సవరణ బిల్లు ఉద్దేశం. ప్రధాన విద్య విషయాలకు సంబంధించిన పరిమితి ప్రయోజనాలవిషయంలోనే ప్రభుత్వం అటువంటి ఆదేశాలు జారీ చేస్తుంది. అదే సందర్భంలో విశ్వ విద్యాలయం తో సంప్రతించి, ఆ తర్వాత ఆదేశాలు జారీ చేయాలని మేము వాంఛించాము. ఉదాహరణకు తెలుగును బోధన భాషగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అనుకొన్నప్పుడనుకోండి. అప్పుడు సెనేట్ కాని సిండికేట్ గాని చర్చించి దాన్ని తమ అభిప్రాయం తెలుపవచ్చు. ఆదేశాల విషయంలో ఎటువంటి వివాదం లేదు.

ముఖ్యమైన విధానాలను రూపొందించడంలో శాసనసభకు అధికారం వుండాలన్న విషయంలో ప్రభుత్వంమీదవచ్చిన విమర్శలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రం మొత్తంమీద అధికారం కలిగినది శాసనసభ అని, దేశం మొత్తంమీద అధికారం కలది పార్లమెంటు అన్న విషయం ఒకానొక సందర్భంలో సూత్రమని అన్నారు. శాసనసభతో సంప్రదించకుండా రాష్ట్రప్రభుత్వం కూడా పెద్దమొత్తాలు తీసుకొని రాజాలదని, శాసనసభ పట్టుతులేనిదే అలా ముఖ్యమైన విధానిర్ణయం ఏవిధంగా తీసుకొనగలదని ఆయన అన్నారు. పరిపాలనా వ్యవహారాలలో కూడా శాసనసభ సమ్మతి అవసరమన్నారు.

ఇప్పుడు విశ్వవిద్యాలయాలు పార్లమెంటుకు అధికారంలేదని చెప్పబోతున్నవనీ, పార్లమెంటుకు అధికారం వున్నట్టు వారు అంగీకరిస్తే, ఈ పరిమితి సంగతి రాష్ట్రప్రభుత్వానికి కూడా అధికారం వుంటుందని ఆయన చెప్పారు.

మొత్తం విశ్వవిద్యాలయాలలో నైన్—ఫాస్ట్ లక్షణ విషయంచేత ఛాన్సలర్ హోదాలోనేని, స్వతంత్ర ప్రతిపత్తికి అర్హం చట్టం క్రింద వారికి కొన్ని అధికారాలు వుండడం మాత్రమేనని ఆయన అన్నారు.

నైన్ ఛాన్సలర్ నియామకం విషయంలో ఈ రాష్ట్రంలో నిబంధనలే దేశంలోని మరి పెక్కు విశ్వ విద్యాలయాలలో అమలులో వున్నవని ఆయన తెలిపారు.

అన్నామలై విశ్వ విద్యాలయంలో, ఆ యూనివర్శిటీ స్థాపకుడు సూచించిన సభ్యులుచిన్నైన్—ఛాన్సలర్‌గా,ఛాన్సలర్ నియమిస్తారని, మూడు సంవత్సరాలు తక్కువ మేరకు అయినా, ఆరు నెలలకాలానికి అయినా, నైన్—ఛాన్సలర్ పదవీ కాలం నిర్ణయించే అధికారం ఆ యూనివర్శిటీ ఛాన్సలర్‌కు కలదని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు :

"ఇటువంటి ఆదేశాలు జారీచేయడానికి మద్రాసుహైకోర్టుకూడా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పడం వాస్తవంకాదు, ఈ ఆదేశాలు కేంద్ర జాబితా 66వ అంశానికి విఘాతంకలిగించినా, ఇవి విద్యాప్రమాణాలు పరస్పరయానికి సంబంధించినవైనా అది మంచి పనికాదని మాత్రం సుప్రీంకోర్టు పేర్కొన్నది. సుప్రీంకోర్టు తీర్పు బోధన భాషకు సంబంధించిన ఆదేశాలకు వ్యతిరేకంగా లేదు.

"ఈ సవరణ బిలులపై గవర్నర్ ఆమోదముద్ర పడిందా ?" అని ప్రధాన మంత్రి నన్ను పోటులో పిలిచి అడిగారు, అది అంత తొందరగా జరగదని, సవరణబిల్లులు ముద్రణ దశలో వున్నవని, మామూలు విధానమూత్రాల నుంచి ఇది న్యాయశాఖామంత్రికి, విద్యామంత్రికి, ముఖ్యమంత్రిద్వారా గవర్నరుకు చేరాలని నేను సమాధాన మిచ్చాను. సహజంగానే దానికి వ్యవధి పడుతుంది. గవర్నర్ ఆమోదముద్ర పొందడానికి నేను తొందర పడడంలేదు."

రాయలసీమలో పశుగ్రాసం బ్యాంకులు

మామిడూరు, మహానందిలలో నెలకొల్పేందుకు యోచన

లిలుపతి, డిసెంబర్ 9 : రాయలసీమలో అనావృష్టి పల్లపెట్టిన ప్రాంతాలలో పశుగ్రాసం కొరత నివారించుటకు విభిన్నట్ల పశుగ్రాసం బ్యాంకులు నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

పశుగ్రాసం బ్యాంకులు ఏర్పాటుచేసే విషయం గురించి రాష్ట్ర ఆటవీశాఖ ప్రధానాధికారి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పశుసంరక్షణశాఖ వారికి అటవీ శాఖవారు అన్నివిధాల సహాయం చేస్తున్నట్టు తెల్పారు. పశుగ్రాసం బ్యాంకుల ఏర్పాటులోపాటు రిజర్వుఅడవులనుంచి రైతులు గడ్డి కోసుకునేందుకు అనుమతిస్తున్నారు. గడ్డిని మోపులుగాగాని, బండ్లమీదగాని, లేదుకు వెళ్లవచ్చును. రైతులు తమ పశువులను (సేకలు మినహా) రిజర్వుఅడవి ప్రాంతాలలో మేపుకోవచ్చును.

అటవీశాఖ ప్రధానాధికారి, పశుసంరక్షణాధికారి జైరెడ్డిలు, భరు శాఖలకు చెందిన నిర్ణయించి కలసి మొన్న రేణిగుంట సమీపంలోని మామిడూరులో పర్యటించి పశుగ్రాసం బ్యాంకు స్థానమును స్థలాన్ని ఎన్నికచేశారు.

కర్నూలు జిల్లాలోని మహానందిలోగల ప్రభుత్వ పశుసంరక్షణాభివృద్ధి కేంద్రంలో కూడా పశుగ్రాసము బ్యాంకు నెలకొల్పేందుకు ప్రభుత్వం పంకల్పించింది. సంబంధ అధికారులు, పేరం గాజులపల్లె ప్రాంతంలో లభించే పశుగ్రాసాన్ని ఈ బ్యాంకుద్వారా వినియోగిస్తారు. (స్వ.వి.)

ఆయుధ కర్మాగారాల యంత్రభాగాల తయారీ

కలకత్తాలో డమ్ డమ్ కేంద్రంలో చేయాలని ప్రభుత్వ సన్నాహాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 : ఆయుధాల కర్మాగారాలలో వాడే పరికరాలు, యంత్రాంగాలు ముట్టగువాటిని అధునికమైనవాటితో మార్చ కలకత్తాలోని డమ్‌డమ్ కేంద్రంలో తయారు చేయాలని, పార్యమైనంతవరకూ విదేశ దిగుమతులను తగ్గించి, మూలద్రవ్యాన్ని అదచేయాలని, రక్షణ మంత్రిత్వశాఖ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ కర్మాగారం మరమ్మత్తుల కర్మాగారం అయినా, వచ్చేనెలనుంచి యంత్ర పరికరాలను చేయగలిగేటంతగా రూపొందించబడుతుంది. లక్ష్యప్రయత్నాలు కూడా పూర్తి కావచ్చాయి. అమెరికా నిలువు చేసిన పథకంలో వున్న యంత్రాలవిభాగాలలో పార్యమైనన్నింటిని యిక్కడే చేసేయత్నం జరుగుతుంది.

ఈ ప్రయత్నాల ప్రాథమికదశ పూర్తి అయినది. డమ్‌డమ్ కర్మాగారంలో పాత వాటిని మరమ్మత్తు చేయడం, విడిభాగాల తయారీ రెండూ పూనికతోచేసి, విదేశీమారక ద్రవ్యాన్ని ఆదాచేయడమే ప్రధాన ధ్యేయమని తెలుస్తున్నది.

———:o:———

రాష్ట్రంలోప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 9 : ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ నెల 11వ తేదీ ఉదయం 10—25 గంటలకు ఇక్కడకు వస్తారు. ఆ రోజు ఆయన నగరంలోనే ఉంటారు. మరునాడు ఉదయం 7 గంటలకు బయలుదేరి 7.45 గంటలకు నాగార్జునసాగర్ చేరుతారు.

ప్రధానమంత్రి అదే రోజున రాజమండ్రి, విశాఖపట్నం పంపర్శిస్తారు. 13వ తేదీ ఉదయం ప్రధానమంత్రి ఢిల్లీ తిరిగి వెడతారు.

డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశమురో పాల్గొనడానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వెంట వెడతారు.

మద్రాసు, కేరళ ప్రతినిధులకు అనుకూలంగా లేనందున హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి పంకల్పించిన దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం రద్దుచేశారు.

డిసెంబరు 14వ తేదీన జరగవలసిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంకూడా రద్దు అయింది.

కాటక ప్రాంతాలలో పిల్లల అమ్మకం

దర్యాప్తు జరిపించాలని ఒరిస్సా శాసనసభలో సూచన

భువనేశ్వర్, డిసెంబర్ 8 : ఒరిస్సాలో వర్షాభావ ప్రాంతాలలో ఇక్కట్లపాలయిన వారిలో కొందరు తమ పిల్లలను అమ్ముకుంటున్నారన్న వార్త నిరాధారమని ప్రభుత్వం చేసిన ప్రకటన నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రస్తావనకు రాగా కొంత గొడవ జరిగింది.

ఒక కాంగ్రెసు ప్రత్యర్థివర్గ సభ్యుడు కొందరు ప్రతిపక్ష నాయకులు ఈ ప్రకటనను నవాలుచేశారు. ఒక నిష్పక్షిక సంఘాన్నినేని దర్యాప్తు జరిపించాలని కోరారు. సుమారు అరగంటసేపు సభ్యుల వాగ్వివాదాలు సాగాయి.

ఉపముఖ్యమంత్రి శ్రీ నీలమణిరౌత్రాయ్ కల్పించుకొనిముఖ్యమంత్రిశ్రీబిజూపట్నాయక్ ఢిల్లీలో ఉన్నారని ఏ నిర్ణయమునూ ఆయనతో సంప్రతించనిదే చేయు వీలులేదని చెప్పగా సభ సద్దుమణిగింది.

బందరు దుకాణాలలో బియ్యం కొరత

మిలుచే విక్రయం నిలుపుదల ఉత్తర్వుఫలితం: ప్రజల ఇక్కట్లు

బందరు, డిసెంబరు 9 : మిల్లులనుండి ప్రభుత్వ అనుమతి లేనిదే ఏమాత్రముబియ్యం కూడా అమ్మరాదన్న కొత్త ఉత్తర్వు అమలుకు రావటంతో, యిక్కడఇప్పుడు 7రిపోర్లో సుమారు 45 డిపోర్లో పూర్తిగా బియ్యం అయిపోయాయి. ఈ డిపోర్లో అధికభాగం ఈ డిపోలపైనే జీవనాధారం ఏర్పరుచుకున్న వారున్నారు.

గిరువలిండి, బందరుకోట, భాలేఖాన్ పేటరాంటి దూరప్రాంతం డిపోర్లో బియ్యం లేనందున ఆ యా ప్రాంతంలో ప్రజలు ఆందోళనపడుతున్నారు. ఈ విషయంలో అధికారులు తగినశ్రద్ధచూపటం లేదని ప్రజ అంటున్నారు.

ఇటు మిల్లర్లో అమ్మకం అవేసి, డిపోలకు పరఫరా నిలిపివేసి ప్రజలను యిబ్బంది కలిగించటం జరుగుతున్నందున, ఈ విధానం పట్ల పౌరులలో విమర్శ విపరీతమైనది. యిరవైనా అధికారులు బియ్యం పరఫరా విషయంలో తగినశ్రద్ధ చూపటం అవసరంగా కన్పిస్తుంది. (స్వ.వి.)

రేషనింగ్ పట్ల రాజ్యసభ సభ్యుల సుముఖత్వం

పి. ఎల్. 480 కింద దిగుమతులు తప్పవని అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 : ఆహారసమస్యపై నేడు రాజ్యసభలో జరిగిన రెండవరోజు చర్చలో దాదాపుగా సభ్యులందరూ పెద్దవారాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడాన్ని బలపరిచారు.

ప్రస్తుతక్లిష్టపరిస్థితిరీత్యా ప్రభుత్వం తీసుకొంటున్న అన్ని చర్యలూ తాము బలపర్చగలమని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయీ అన్నారు. రేషనింగ్ విషయంలో మొదట తమపార్టీ వ్యతిరేకంగా వున్నప్పటికీ ప్రస్తుతంవున్న లోటు పరిస్థితులలో రేషనింగ్‌కంటే గత్యంతరం లేదని శ్రీ వాజపేయీ అన్నారు. రేషనింగ్ విధానాన్ని అంగీకరించని కొన్ని రాష్ట్రాలను ఆయన విమర్శించారు.

ప్రభుత్వం దేశవ్యతిరేక విధానం అవలంబిస్తున్నదంటూ ఆహారవిధానాన్ని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త విమర్శించారు. ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా విమర్శించిన సభ్యుడు యీయన ఒక్కరే. ప్రభుత్వం అఖిల భారత విధానం ఒకటి అనుబంధపరిశీలనతోంది. ఆహారంకోసరం పి. ఎల్. 480పై పూర్తిగా ఆధారపడటాన్ని శ్రీ గుప్త నిశితంగా విమర్శిస్తూ, కేంద్ర ఆహారశాఖ పి. ఎల్ 480కి విధాగంలాగ కనబడుతోందని అన్నారు.

ఆహారమంత్రి ప్రకటించిన వివిధ అంశాలకు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాభాయ్‌పటేల్ తమ ఆమోదాన్ని తెలుపుతూ రేషనింగ్ ప్రవేశపెట్టటాన్నిమటుకు వ్యతిరేకించారు. రేషనింగ్‌వలన ఆహారధాన్యాలు దాచివేసే ప్రమాదం వున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ, సమస్తానికి పి. ఎల్. 480 ద్వారా ధాన్యం దిగుమతి చేసుకోకపోయినా ఏటా పరిస్థితి దీర్ఘకాలంగా ప్రభుత్వం ఆధారపడరాదని అన్నారు.

స్వతంత్రసభ్యుడు శ్రీ అబ్దుల్ ఖనీదార్ ప్రసంగిస్తూ, దేశం స్వయంసమృద్ధి సాధించే వరకు పి. ఎల్. 480ద్వారా దిగుమతులు తప్పవని అన్నారు. ప్రజాస్వామ్య దేశాలకు సహాయం చేస్తున్న అమెరికాను అడపాదడపా విమర్శించటం పరికాదనిగూడ ఆయన అన్నారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పెద్ద పెద్ద వ్యవసాయక్షేత్రాలు ఏర్పాటుచేయటాన్ని ఆయన వ్యతిరేకించారు.

రాష్ట్రాలలో పెద్ద పెద్ద విత్తనాల క్షేత్రాలను ఏర్పాటుచేయడాన్ని, ఎరువులను దిగుమతి చేసుకోవడానిని దాదాపు అందరు సభ్యులు బలపరిచారు.

ఎమ్మిగనూరులో ఒక వ్యక్తి హత్య

మరొకనికి గాయాలు

హైదరాబాద్, డిసెంబర్ 8 : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామంలో నిన్న సాయంత్రము తొమ్మండుగురు వ్యక్తులు ఈడిగ ఈరన్న అనే అతనిని హత్య చేశారనీ, మరొకనికి గాయపరచారనీ తెలియవచ్చింది.

ముద్దాయిలు సాయుధులై ఈ దాడి జరిపినట్లు ఇక్కడ పోలీసు ప్రధానకార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది. వివరాలు అందలేదు.

నాల్గవ ప్రణాళికకు ఉద్యానవన జరుగదు

ప్రస్తుత ప్రతేరక పరిస్థితులద్దృష్ట్యా వార్షిక ప్రణాళికదాపొందించినట్టు మెహతావెల్లడి

అహ్మదాబాద్, డిసెంబర్ 8 : ప్రస్తుతం వార్షిక ప్రణాళికవల్ల దృష్టిని కేంద్రీకరించడం నాల్గవ ప్రణాళికకు ఉద్యానవన పెప్పడం ఎంతమాత్రం కాబోదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ స్పష్టంచేశారు

స్థానిక మేనేజిమెంట్, అర్థిక సంఘాల అధ్యక్షుల ఏర్పాటైన ఒక సభలో శ్రీ మెహతా మాట్లాడుతూ, నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో చేపట్టవలసిన దేశాభివృద్ధి సంబంధించిన పెక్కు పథకాలు వార్షిక ప్రణాళికలో చేర్చబడినవన్న విషయం వాస్తవం కాదని చెప్పారు.

1964 నుంచి 1969 వరకు రక్షణ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని నాల్గవ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, వార్షిక ప్రణాళికలో చేసిన పనిరింపులు, రక్షణ రంగంలో వినియోగానికి అవసరమైన అటవుపు పేటాయింపులద్దృష్ట్యా అవశ్యకమని ఆయన అన్నారు.

విదేశీమారకద్రవ్యం ఇబ్బంది మనకు ప్రధాన అవరోధమని, విదేశీ సహాయం ఎంత వరకు అభ్యర్థనుపుతుందో నిశ్చయంగా తెలియని కారణంగా, సహకార అమలుకు పనిహాయే విధంగా వార్షిక ప్రణాళిక రూపొందించవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

భారత్‌లోంటి అర్థిక వ్యవస్థకల దేశంలో లక్షణము, అభివృద్ధి కార్యక్రమాలకు మధ్య మనులికమైన పెంపుదల ప్రయత్నాలు రక్షణ విషయంలో వ్యక్తిత్వ ఆధారపడటంలేదు, దగిన ప్రాతిపదిక ఆధారపరిశోధన, ఇంధనం, ఉపాయిక పదార్థాల అభివృద్ధి, నవ్యతకైన నిర్బంధిసంఖ్య పెంపుదల అని ఆయన వివరించారు.

ప్రణాళికలో సమాజానికి ప్రధానమైన సాధారణవిద్య, ఆరోగ్య సౌకర్యాలు, పెంగుకుడిన వర్గాల సంక్షేమంపట్ల కూడా శ్రద్ధచూపవలసి వున్నదని ఆయన చెప్పారు.

అయిదేళ్లకాలంలో ప్రత్యేకపరిశీలనం ప్రణాళికలో ఏటా సవరింపులు చేయవలసిరావచ్చు లేదన్నది గుర్తించబడిన విషయమనీ, అయితే ఇప్పుడు మొదటి పంచవర్షంలోనే చేసే పనిరింపులు చాతిత్రమైనవిగా కనపడ్తే, దానికి కారణం ప్రస్తుతం పనం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులని ఆయన చెప్పారు.

ఆహార, వ్యవసాయరంగం, నిగుమతి, దిగుమతులలో వ్యత్యాసాలు నేడు సవరణ ఎదుర్కొంటున్న సమస్యలని ఆయన అన్నారు.

ఆహార రంగంలో, పప్పులు కొరతను ఎదుర్కొనేందుకు అపరా ధాన్యాల సేకరణ, పంపిణీ ఏర్పాట్లు చేయబడుతున్నవని, ఒపరి ఈ కొరతను ఎదుర్కొనేందుకు తగిన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరిగినట్టయితే, రాబోవు పంచవర్షాలలో అసమాన అంటు మనం సరిక్కరించగలమని ఆయన చెప్పారు.

ఎగుమతి, దిగుమతులలో అసమానతను గురించి ఆయన ప్రస్తావిస్తూ, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా స్వదేశంలో ఏర్పాట్లు చేసుకొనేందుకు చర్యలు తీసుకోబడుతున్నవని తెలిపారు. ఇతనవరకు మనం దిగుమతి చేసుకొంటున్న వస్తువులకు, స్వదేశంలో ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసుకొనేందుకు మనం పూర్తి అవకాశాన్ని వినియోగించుకోవాలని — ఆయన అన్నారు. నాల్గవప్రణాళికలో ఈ కృషి ఒక భాగమని ఆయన చెప్పారు.

బందరులో ఉయ అసూతి సౌపన

సలం కేటాయింపుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 8 : "క్షయ రోగులకు ప్రత్యేకంగా ఆసుపత్రి నిర్మాణానికి కర్నూలులో స్థలం కేటాయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ అధ్యక్షతను జరిగిన, ప్రభుత్వ ఆసుపత్రి సంబంధ సంఘం తీర్మానించింది.

ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి మధ్య ఉన్న రోడ్డును ఆసుపత్రి వారి ఆధీనంచేసి, ఈ రెండు ఆసుపత్రులకు వీలుగా పొట్టు ఆపరేటింగ్ వార్డు, జంట ఆపరేషను థియేటరు నిర్మాణం త్వరితంగా జరిపే విషయం గురించి ప్రభుత్వాన్ని కోరారు.

ఇప్పటి ప్రసూతి ఆసుపత్రిలో బెడ్ సౌకర్యంకు, పిల్లలకు విశిష్టమైన ప్రత్యేక గదులు నిర్మించినప్పుడే యూనిసెఫ్ సహకారం పొందటం జరుగుతుందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి దాగాటే, పెట్టిన షరతువల్ల, బందరులోని సంక్షేమ నిధి సంఘంవారు తమ నిధులు ఇందుకు బదలాయించాల్సిందిగా కోరుతూ తీర్మానించారు.

(ఇందుకు రాష్ట్ర సంక్షేమ నిధి ఇచ్చినరు. 15 వేల

1967-68 నాటికి 6 నౌకల విడుదల

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం అధికారి ఆశాభావం: "స్టేట్ ఆఫ్ మైసూర్" నౌక జలప్రవేశం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 9: హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించిన "స్టేట్ ఆఫ్ మైసూర్" అనే మోటారునౌకను — మద్రాసు గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్ నేడు ఉదయం భక్తిశ్రద్ధల నిర్వహించారు. లంగ్రజిస్టేట్ గవర్నర్ శ్రీ పద్మనాభం ధనపుపిళ్లై ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

భారత నౌకాపరిశ్రమ నిర్మిస్తున్న మిట్టు దిక్షిణం నౌకలలో "స్టేట్ ఆఫ్ మైసూర్" నౌక అరవది. ఈ సంస్థ వారు ఈ రకం నౌకలు 9 నిర్మిస్తారు. అవి 10300, 12600 టన్నుల నౌకలు. హిందూస్థాన్ నౌకానిర్మాణ సంస్థనుంచి జలప్రవేశం చేసిన నౌకలో "స్టేట్ ఆఫ్ మైసూర్" 43 వది. సరాసరి 30 లక్షల టన్నులుగల 39 నౌకలను హిందూస్థాన్ నౌకానిర్మాణసంస్థ ఇంతవరకు విడుదల చేసింది. 7 నౌకలు నిర్మాణంలో వున్నాయి.

నౌకానిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్. సి. రవూత్ మైసూరు మహారాజాకు స్వాగతం చెబుతూ, 1967—68లో తమ సంస్థ 6 నౌకలను విడుదల చేయడం సాధ్యపడుతుందనిఅన్నారు. అయితేఅనవరమైన ఆర్థికవనరుల సమకూర్చడంపై ఇది ఆధారపడి వుంటుందని ఆయన పేర్కొన్నారు. 4 కోట్ల రూపాయలతో మంజూరైన డ్రైడాక్‌గురించి శ్రీ రవూత్ ప్రస్తావించి, 1968 నాటికి గ్రేవింగ్‌డాక్ పూర్తికాగలదని భావిస్తున్నామని చెప్పారు.

భారత షిప్పింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గోవిందసేట్ మాట్లాడుతూ, హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మిస్తున్న తమసంస్థ నౌకలలో "స్టేట్ ఆఫ్ మైసూర్" 13 వది అన్నారు.

ఇప్పుడు జలప్రవేశం జరుగుతున్న నౌకతో మరో 11 నౌకల నిర్మాణానికి ఆర్డర్ ఇచ్చామన్నారు. ఇప్పటికి తమ సంస్థకు 32 నౌకలు వున్నాయని, వీటికర పెట్టుబడి 40 కోట్ల రూపాయలని ఆయన తెల్పారు. హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మిస్తున్న నౌకలు గాక, యుగోస్లావియా, పోలెండ్‌లలోని నౌకా నిర్మాణ కేంద్రాలలో మరొక 10 నౌకలు నిర్మించబడుతున్నట్లు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్లై మాట్లాడుతూ, మైసూర్ మహారాజా మహత్తర పురుషుడని శ్లాఘించారు. హిందూస్థాన్ నౌకానిర్మాణ సంస్థలోనివివిధశాఖల మధ్య సంపీభావాన్ని శ్రీ థానుపిళ్లై కొనియాడారు. భారత షిప్పింగ్ కార్పొరేషన్ గణనీయమైన ప్రగతిని సాధించిందని ఆయన వివరించారు.

మైసూర్ మహారాజా శ్రీ జయచామరాజ వడియార్ (మద్రాస్ గవర్నర్) ప్రసంగిస్తూ, నౌక జలప్రవేశోత్సవం జరుపవలసిందిగా కోరిన రవాణాశాఖవారికి కృతజ్ఞత వ్యక్తపరిచారు. నౌకానిర్మాణసంస్థలోని వారందరికీ శ్రీ వడియార్ శుభాకాంక్షలు తెల్పారు. నౌకానిర్మాణాన్ని కనుగొన్న వాల్‌చంద్ హీరాచంద్, సింధియా కుటుంబాలను ఆయన జోహార్లర్పించారు.

కొచ్చిన్‌లో రెండవ నౌకానిర్మాణ కేంద్రం నెలకొల్పవలసిన అవసరం వుందని మద్రాస్ గవర్నర్ వివరించారు. నౌకలు ఇతర దేశాలకు భద్రతకు పంపడాన్ని తీసుకువెళ్లడంతోపాటు, సంస్కృతీసంబంధాలను కూడా నెలకొల్పుతాయని శ్రీ వడియార్ పేర్కొన్నారు.

"స్టేట్ ఆఫ్ మైసూర్" నౌక సమీనా శ్రీ జయచామరాజ వడియార్‌కు సమర్పించబడింది.

మైసూర్ మహారాజా నిన్న సింహాచలంలోని నరహరి సింహస్వామి దేవాలయాన్ని సందర్శించి అగ్రనులు జరిపారు. దేవస్థానం ధర్మకర్తలు ఆయనకు దేవాలయ మర్యాదలతో స్వాగతమిచ్చారు.



భారతదేశ పర్యటనలోనున్న ఇంగ్లండ్ నుండి వ్యాపారులు బృందాలు సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. యూనెస్కో 3 వ రోజు సమావేశాలు జరిగాయి. పట్నం ఆర్బరీ రాయబారి లార్డ్ నార్థాంప్టన్, భారత లఘుపరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పాల్గొన్న సన్నివేశం. ఈ మహోత్సవం రు. 9 లక్షల మేరకు ఉంటుంది.

రంగస్థలాలు

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రప్రజలంతటా బాగా అభివృద్ధి పొందుతూన్న విశ్వాసం నాకు వున్నది. నేనింత పరిశ్రమ చేయుగలిగితే మిత్రులు లక్ష్మీ లక్ష్మీ పరిపత్యగారు ఈ ఉద్యమాన్ని సమిష్టి స్థాయి వరకు నడిపించగలరని నమ్ముతున్నాను" "ఉత్తర్ప సంపన్న ప్రణాళికలోనైనా నా విశ్వాసం సొంత పలకైనా కార్యరూపం దాల్చగలదని విశ్వసిస్తున్నాను. అయితే, రంగస్థలాల నిర్మాణం విషయంలో కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడటం సమంజసం కాదు. రంగస్థల, చలనచిత్రరంగాల్లో పేరొందిన మహామహులు, ధనిక వర్గాలకు చెందిన ఇతర పెద్దలు అనేకమంది ఆంధ్రదేశంలో ఉన్నారు. వారంతా కూడా ఈ విషయంలో మహాకలిం గలరని అనుకున్నాను" అన్నారాయన.

సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు గత వారం పదిరోజులుగా నాటకాలను ప్రదర్శిస్తున్న విషయాన్ని ప్రస్తావించి, ఆయన మహారు 10 లక్షల రూపాయలు యిస్తానంటే సేకరించారని, ఈ విధంగా తమకు లోటుపాటు లేకుండా అంతా సమైక్య కృషి జరిపితే సాధించలేనిదంటూ ఉండదని ముఖ్యమంత్రి అన్నారు.

నాటక కళలో ఇక్కడ నిష్ణాతుడికి ఒక విస్తృత పథకం అవసరమనీ, "రజ్జరీ" వంటి ప్రదర్శనా శాలలను నిర్మించి ఏర్పాటు చేసి బాధ్యతలను కూడా రాష్ట్రంలో వున్న ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం, సంగీత నాటక అకాడెమీ వంటి నాటక శిక్షణాలయాలు చేపట్టాలని ఆయన కోరారు.

విదేశాలలో, ఆంధ్రనాటక కళకు బహుముఖ ప్రశంసలు వచ్చాయనీ, అయినా మరింత పరిపుష్టంగా ఆకర్షణీయంగా ఉండే నాటకాలను ప్రదర్శించడానికి తగిన శిక్షణ అవసరమనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రసంగం

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రసంగిస్తూ, ఆంధ్రనాటక కళాపరిషత్తు తమకు గత 25 సంవత్సరాల నుంచీ ఉన్న ఆనుభవాలను వివరించారు. అప్పటికీ, ఇప్పటికీ నాటక రంగంలో అనేకమైన మార్పులు వచ్చినవని ఆయన అన్నారు. ఈ రంగంలో శ్రీ స్థానం నరసింహారావు వంటి ఉత్తమ నటులు ఒక విశిష్టతను, మార్పు విడాపట్టి తీసుకొని వస్తారని ఆయన ఉద్ఘాటించారు.

చరిత్రలో నిలువగలిగిన నాటకాలు రావాలంటే తగిన శిక్షణ అవసరమని మంత్రి చెప్పారు.

సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రసంగిస్తూ, గతంలో నాటక కళకు ఉన్న ప్రాశస్త్యం, పోషణ ఈ నాడు కొరవడిందనీ ఈ కళ యొక్క అభివృద్ధి స్తంభించి పోయిందనీ, అప్పటి కీర్తి ప్రతిష్ఠలు దిగజారుతున్నదనీ, తీవ్ర ఆందోళనను విచారాన్ని వ్యక్తం చేశారు.

1929 లో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీ రామచంద్రారెడ్డి ప్రభృతులు ఆంధ్ర నాటక కళా పరిషత్తు ప్రారంభించినాడు ఉత్తమ నాటకాలు అనేకం ప్రదర్శింపబడినవి, అయితే కళ్ళ పంపట్రాల ఆనంతరం కళ ఎంతవరకు ప్రవర్ధమానం చెందినదని ఆలోచిస్తే భయం వేస్తున్నదనీ, ప్రగతిని సాధించాలనే ఆకాంక్ష కూడా ఎవరికీ ఉన్నట్లు కనిపించటం లేదనీ శ్రీ సూర్యచంద్రరావు అన్నారు.

ఆ రోజులలో ఆంధ్ర దేశానికి కీర్తి నార్జించి పెట్టిన ప్రముఖులు అడ్డంకి శ్రీరామమూర్తి, స్థానం నరసింహారావు, మారి బాబు వంటివారు, ఈనాడు కడు హీన స్థితిలో జీవిస్తున్నారనీ, అట్టి గొప్ప నటులు సరైన పోషణ లేక పరితపిస్తున్నారనీ అదే పరిస్థితి కొనసాగితే అది సమాజానికి శ్రేయస్కరం కాదనీ ఆయన నక్కాజేంచారు. వీరిని గౌరవించి పోషించే బాధ్యత ప్రభుత్వం తప్పకుండా చేపట్టాలని ఆయన అర్థించారు.

అప్పట్లో నటులు పలుకుతూ, నాటక చరిత్రలో విశిష్టస్థానాన్ని సృష్టించి, ఆధునిక ఔన్నత్యాన్ని నాటక రంగానికి ఆంధ్ర నాటక పరిషత్తు చేస్తున్న సేవ అమోఘమని పరిషత్తు మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అభినందించారు.

